వినియోగదారులకు గ్యాస్ ఈకేవైసీ చేస్తున్న శ్రీబాలాజీ ఏజెన్సీ సిబ్బంది

గ్యాస్ ఈకేవైసీకి స్పందన

పెంచికల్ పేట్,డిసెంబర్24 మండలంలోని ఎల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన గ్యాస్ ఈకేవైసీకి స్పందన లభించింది. కాగజ్‌నగర్ శ్రీ బాలాజీ ఇండియన్ ఏజెన్సీ నిర్వాహకులు కిషన్, సర్పంచ్ దుర్గం రాజన్న ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన గ్యాస్ ఈకేవైసీ కార్యక్రమం నలుగురు మంది సిబ్బందితో దాదాపు 200 మంది వినియోగదారులకు గ్యాస్ కన్స్యూమర్ నంబర్‌కు,ఆధార్‌కార్డ్, మొబైల్ నంబర్, బ్యాంక్ అకౌంట్ ను లింక్ చేస్తూ సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరిస్తూ ఈకేవైసీ చేశారు. ఒక గ్రామ పంచాయతీ కాకుండా మరిన్ని గ్రామపంచాయతీల్లో వినియోగదారుల ఈకేవైసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని వినియోగదారులు కోరారు. ఇక్కడ ఏజెన్సీ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

అటవీ అభివృద్ధి పనులతో ఎంతో మేలు

సమావేశంలో అటవీ అభివృద్ధి సంస్థ , కాగజ్‌నగర్ పేపర్ మిల్లు (జేకే కంపెనీ) అధికారులు

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, డిసెంబర్ 24: కాగజ్‌నగర్ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ(టీఎస్ఎఫ్‌డీసీ)ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివిధ పనుల ద్వారా పలువురు లబ్ధిదారులకు ఎంతో మేలు చేకూరుతుందని ఫారెస్ట్ స్టీవార్ట్ షిఫ్(ఎఫ్ఎస్‌సీ) లీడ్ ఆడిటర్ అమీనా సుమన్ పాల (శ్రీలంక) అన్నారు. కాగజ్‌నగర్ లోని అటవీ అభివృద్ధి సంస్థ డివిజన్ కార్యాలయంలో మేనేజర్ శ్రీశ్రావణి ఆధ్వర్యంలో లబ్ధిదారుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి సుమన్ పాల్‌తో పాటు ఢిల్లీ నుంచి కేంద్ర ఆడిట్ బృందం సభ్యులు మృణాల్, ప్రవీణ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులతో మాట్లాడి అటవీ అభివృద్ధి సంస్థ ద్వారా ఏ విధంగా సేవలు అందుతున్నాయో తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. అటవీశాఖ ఆధ్వర్యంలో పెంచుతున్న నీలగిరి తోటల కలపకు అంతర్జాతీయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. లబ్ధిదారుల సమావేశం అనంతరం డివిజన్ కార్యాలయంలో నిర్వహిస్తున్న వివిధ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి అక్బర్, ఐఎఫ్ఎస్ రిటైర్డ్ సీఎఫ్, కాగజ్‌నగర్ ఎఫ్‌డీవో వేణు బాబులు అనుసంధాన కర్తలుగా వ్యవహరించారు. ఈ సమావేశంలో కాగజ్‌నగర్ పేపర్ మిల్లు(జేకే కంపెనీ) జనరల్ మేనేజర్ సురేంద్ర నర్కడే, ప్లాంటేషన్ మేనేజర్‌లు సురేశ్, లక్ష్మణ్, డిప్యూటీ ప్లాంటేషన్ మేనేజర్ రాకేశ్, డిప్యూటీ రేంజ్ అధికారి ఝన్సీ లక్షి, పలువురు కాంట్రాక్టర్లు, లారీ, ట్రాక్టర్ల యజమానులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

జైనూర్ డిసెంబర్ 24: అనక దేవేందర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని కోలాం వెనుకబడిన ఆదివాసీ గ్రామాలైన సింగపూర్, కొండపటార్ గ్రామాల్లో చలితీవ్రత ఎక్కువగా ఉండడంతో నిరు పేద కోలాం కుటుంబాలకు వంద దుప్పట్లు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీడాం రాజు, ఆత్రం నాగోరావ్, అత్రం దౌలత్‌రావ్, అనక వెంకటేశ్, ఆడ జంగు, కుడ్మెత వినోద్, మహర్ సంఘం అధ్యక్షుడు సోన్‌కాంబ్లె సిద్ధార్థ్, ఆత్రం లాల్‌శావ్ వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో ఆడాలి

కౌటాల, డిసెంబర్ 24 : క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడాలని ఎస్ఐ మధూకర్ సూచించారు. ఆదివారం మండలంలోని ముత్తంపేటలో ముత్తంపేట్ ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడలతో కలిగే లాభాల గురించి వివరించారు. ఈ పోటీల్లో విన్నర్ జట్టుకు మొదటి బహుమతిగా రూ. 25 వేలు ,అదేవిధంగా రన్నర్ జట్టుకు రూ.15 వేలు ,రెండో బహుమతిగా అందించనున్నట్లు నిర్వహణ కమిటి తెలి పారు. జట్టు ఎంట్రీ ఫీ కింద వేయి రూపాయలు చెల్లించాలని కమిటీ సభ్యులు తెలిపారు.

నేడు హన్మాండ్ల మల్లయ్య వర్ధంతి

తిర్యాణి, డిసెంబర్ 24: మాజీ జడ్పీటీసీ హన్మాండ్ల మల్లయ్య 22వ వర్ధంతి సభను మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించనున్నట్లు ఆసిఫాబాద్ మర్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హన్మాండ్ల జగదీశ్ తెలిపారు. అలాగే ఈ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆయన స్మారకార్థం గడలపల్లి గ్రామంలో క్రికెట్ పోటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ క్రీడల్లో మొత్తం 18 జట్లు పాల్గొన్నట్లు పేర్కొన్నారు. ఈ క్రీడలు మూడు రోజుల నుంచి కొనసాగుతున్నట్లు వ్యాయమ ఉపాధ్యాయుడు(పీడీ) కుర్సెంగ శ్రీనివాస్ తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి, జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్,పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నట్లు తెలిపారు.

అడవి పందుల దాడిలో పత్తి,కంది పంటలు ధ్వంసం

లింగాపూర్,డిసెంబర్ 24: మండలంలోని లొద్దిగూడ, దంపూర్, సీతారాం నాయక్ తాండ,కొలాంగూడ,చిన్నదాంపూర్,అమృత్‌గూడ తదితర గ్రామాల్లో చేతికందివస్తున్న పత్తి, కంది పంటలను అడవి పందులు దాడి చేసి తీవ్రంగా నష్టపర్చుతున్నాయని ఆయా గ్రామాల్లోని గిరిజనులు తెలిపారు. ఓవైపు సకాలంలో వర్షాలు పడక అడపాదడప కురిసిన వర్షాలతో ఓ మాదిరిగా పంటలు సాగవ్వగా అవి చేతికందే సమయంలో అడవి పందులు పంటలను దాడి చేసి ధ్వంసం చేస్తున్నాయని ఆవేదనవ్యక్తం చేశారు. అధికారులు ధ్వంసమైన పంటలకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

మాల మహానాడు జిల్లా కమిటీ ఎన్నిక

కాగజ్‌నగర్ టౌన్, డిసెంబర్ 24 కుమ్రంభీం జిల్లా మాల మహానాడు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం త్రిశూల్ పహాడ్ వద్ద మాల మహానాడు సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర సలహాదారుడు ముల్కల సుభాశ్, వెంకటేశ్, బావనపెల్లి నర్సయ్య, రెడ్డి గోపిలు హాజరై నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ జిల్లా అధ్యక్షుడిగా పర్స వెంకటేశ్, కార్యదర్శి తౌటి తిరుపతి, ఉపాధ్యక్షుడిగా మల్లపెల్లి రాజనర్సయ్య, ఎడ్ల శ్రీనివాస్, పత్తి మల్లేశ్, సంయుక్త కార్యదర్శులుగా కడారి శ్రీనివాస్, మామిడి రమేశ్, చింతల సత్యనారాయణ, ఎం. బాలాజీ, కోశాధికారిగా జూపాక చందులు ఎన్నికయ్యారు.

వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

- ప్రతిరోజూ గంట సమయం కేటాయించాలి
- సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలి
- నిర్లక్ష్యం చేస్తే ఆరోగ్యానికే ముప్పని హెచ్చరిస్తున్న వైద్యులు

పెంచికల్ పేట్ : జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆసనాలు వేపిస్తున్న ఉపాధ్యాయులు

పెంచికల్‌పేట్, డిసెంబర్ 24: 'ఆరోగ్యమే మహాభాగ్యం' ఆరోగ్యాన్ని మించిన ఆస్తి లేదని నాటి నుంచి పెద్దలు చెప్తూ వస్తున్నారు. మారుతున్న కాలం, తీసుకుంటున్న ఆహారం, పెరుగుతున్న టెక్నాలజీ ఆరోగ్యానికి హాని తలపెడుతున్నాయి. వాటి నుంచి మనకు మనం రక్షించుకోవాలంటే వ్యాయామానికి,క్రీడలకు సమయం కేటాయించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటాం. మండలంలో దాదాపు ప్రతిరోజూ 100 మందికి పైగా ఉదయాన్నే రన్నింగ్, వాకింగ్, యోగాసనాలు వంటివి చేస్తున్నారు. ఎల్కపల్లి హనుమాన్ విగ్రహం నుంచి డంపింగ్ యార్డ్, ఎల్లూరు బొక్కి వాగు ప్రాజెక్టు కట్ట, లోడ్పల్లి, అగర్‌గూడ,బొంబాయి గూడ, చెడ్వాయి, దరోగపల్లి యువకులు పెంచికల్‌పేట్, కాగజ్‌నగర్ డబుల్ ప్రధాన రోడ్ గుండా నిత్యం వ్యాయామం చేస్తున్నారు. అన్ని గ్రామాల్లో వ్యాయామం,క్రీడలపై యువతలో చైతన్యం తీసుకురావాలని వ్యాయామ ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. అలాగే చలికాలంలో ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ జాగ్రత్తలు పాటించి ఆరో గ్యాన్ని కాపాడుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

బరువు తగ్గి ఆరోగ్యంగా ఉంటున్నా

నా పేరు రావుల కృష్ణ. ట్రేడర్స్ వ్యాపారం నడుపుతున్నాను. ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు షాపులో కూర్చొని ఉండడం ద్వారా అధిక బరువు, పొట్ట పెరిగింది. మిత్రుల సలహా మేరకు రోజూ ఐదు కిలోమీటర్లు రన్నింగ్ చేస్తూ ఆసనాలు చేస్తున్నాను. 75 కేజీల బరువు నుంచి 65 కేజీల వరకు తగ్గాను. రూ పాయి ఖర్చు, మందులు లేకుండా 10 కేజీల బరువుతోపాటు పొట్ట కూడా తగ్గింది. ప్రస్తుతం పూర్తి ఫిట్నెస్‌గా ఉన్నా.

- రావుల కృష్ణ వ్యాపారి, ఎల్కపల్లి

వ్యాయామానికి గంట సమయం కేటాయించాలి

ప్రతి ఒక్కరూ వ్యాయామానికి, క్రీడలకు ఒక గంట సమయం కేటాయించాలి. వీలును బట్టి ఉదయం లేదా సాయంత్రం సమయాలను ఎంచుకోవాలి. రన్నింగ్ వాకింగ్ ఆసనాలు ఆరోగ్యానికి మంచివి. యువత ఇష్టమైన క్రీడలను ఎంచుకొని వాటిలో నైపుణ్యం పెంచుకోవాలి. క్రీడలపై ఆసక్తి ఉన్నవారు సలహాలు సూచనల కోసం తమను సంప్రదించవచ్చు.వ్యాయామానికి వీలు లేని వారు కనీసం రోజూ సూర్య నమస్కారాలు చేయడం ఆరోగ్యానికి శ్రేయస్కారం.

- శ్రీధర్, పీఈటీ జడ్పీహెచ్ఎస్ పెంచికల్‌పేట్

ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి

చలికాలం దృష్టిలో ఉంచుకొని వ్యాయామం చేసేవారు ఉదయాన్నే గోరువెచ్చని ఒక గ్లాసు నీళ్లు తాగడం మంచిది. వ్యాయామం ద్వారా శరీరంలో రక్త ప్రసరణ సమతుల్యంగా జరుగుతుంది. రాత్రి సమయాల్లో కూ డా వెచ్చగా ఉండే దుస్తులు ధరించాలి. ముఖ్యంగా చిన్నపిల్లల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలి. కరోనా ప్రబలే అవకాశం ఉన్నందున తప్పకుండా సామాజిక దూరం మాస్క్ ధరించాలి.జాగ్రత్తలు పాటిస్తేనే ఆరోగ్యం గా ఉంటాం.

-నేహా తస్లిం వైద్యాధికారి, పీహెచ్‌సీ పెంచికల్‌పేట్

ధాన్యం, ట్రాక్టర్ ఇంజన్ దగ్ధం

- ట్రాక్టర్ కేసరుతో ధాన్యం పడుతుండగా చెలరేగిన మంటలు

మంటల్లో పూర్తిగా కాలిపోయిన ట్రాక్టర్ ఇంజన్

చింతలమానేపల్లి, డిసెంబర్ 24 మండల కేంద్రంలో ఆదివారం వరిగడ్డ పడుతుండగా ఆకస్మికంగా ట్రాక్టర్ కేసర్లలో మంటలు చెలరేగి ట్రాక్టర్ ఇంజన్‌తో పాటు వరి ధాన్యం గడ్డ పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు రైతులు తెలిపిన ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన విలాసాగరపు సత్తయ్య అనే రైతు తన పొలంలో వరి గడ్డను ఆదివారం ట్రాక్టర్ కేసరుతో ధాన్యం పడుతుండగా ఆకస్మాత్తుగా కేసర్లో నుంచి మంటలు చెలరేగాయి. కాగా మంటలు భారీగా చెలరేగడంతో స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా అదుపులోకి రాలేదు. ఈ ఘటనలో అదే గ్రామానికి చెందిన వీరయ్య ట్రాక్టర్ ఇంజన్ పూర్తిగా కాలిపోగా వరిధాన్యం కుప్ప పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో సుమారు 30 బస్తాల వరి ధాన్యం దగ్ధం కాగా లక్షలో ఆస్తి నష్టం వాటిల్లినట్లు రైతు సత్తయ్య బోరున విలపించాడు. ట్రాక్టర్ ఇంజన్ పూర్తిగా కాలిపోయినట్లు ట్రాక్టర యజమాని వీరయ్య తెలిపారు. అనంతరం ఎస్ఐ సురేశ్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

ఇంటి నిర్మాణాన్ని అడ్డుకునేందుకు యత్నం

ఇంటి నిర్మాణం అడ్డుకునేందుకు వచ్చిన ఫారెస్ట్ అధికారులు

పెంచికల్‌పేట్, డిసెంబర్24 : మండల కేంద్రానికి చెందిన రాజమౌళి పెంచికల్‌పేట్ కాగజ్‌నగర్ ప్రధాన రహదారి పక్కన అతను 20 సంవత్సరాల నుంచి ఉంటున్న స్థలం సర్వేనంబర్ 61లో నూతనంగా నాలుగు రూముల ఇంటిని నిర్మించుకుంటున్నాడు. ఆదివారం స్లాబ్ వేస్తున్న క్రమంలో ఎఫ్ఆర్‌వో వేణుగోపాల్ సిబ్బందితో కలిసి ఈ స్థలం మా ఫారెస్ట్ భూమి అంటూ జీపీఎస్‌లో చూపిస్తున్నదని ఇంటి నిర్మాణం అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఇంటి యజమాని తనకు రెవెన్యూ వారు అందించిన భూమిపట్టా పత్రాలను చూపించాడు. అనంతరం స్లాబ్ వేయడం కొనసాగించి పూర్తి చేశారు. ఈ విషయమై తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావును వివరణ కోరగా సమస్య తన దృష్టికి వచ్చిందని రెవెన్యూ,ఫారెస్ట్ మధ్య వాగ్వాద స్థలంగా ప్రస్తుతం ఉందని ,ఈ నాలుగు రోజుల్లోనే జాయింట్ సర్వే నిర్వహిస్తామని ఫారెస్ట్ అధికారులు కూడా తమ ఆధారాలు తీసుకురావాలని కోరారు. సర్వే అనంతరం స్థల వివరాలను ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని పేర్కొన్నారు.

శివ మల్లన్నకు బోనాలు

- అందుగులగూడ గుట్టపై మూడు రోజుల పాటు జాతర

బెజ్జూర్: మల్లన్న గుట్టపై బోనాలు వండుతున్న మహిళలు

బెజ్జూర్, డిసెంబర్ 24 : మండలంలో ఆదివారం శివ మల్లన్నకు షష్ఠి బోనాల వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో శివ మల్లన్నకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా మండలంలోని అందుగులగూడ శివ మల్లన్న గుట్టపై మూడు రోజుల పాటు షష్ఠి బోనాల జాతర నిర్వహించారు. జాతరకు సలుగుపల్లి, సులుగుపల్లి, డబ్బుగూడ, మద్దిగూడ, అర్కగూడ, కుంటలమానెపల్లి, అందుగులగూడ తదితర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మల్లన్నకు బోనాలు సమర్పించారు. గుట్టపైనే బోనాలు వండుకొని సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కురం హన్మంతు, చాకటి విజయ్ కుమార్, ఎంపీటీసీ కురం లక్ష్మి, భక్తులు పాల్గొన్నారు. కాగా ఈ జాతర సోమంవారం కూడా కొనసాగనున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు.

పత్తి రైతు పరేషాన్

- ధరలేక ఇబ్బందులు పడుతున్న రైతులు
- మిగ్ 'జాం' తుఫాన్‌తో నష్టం

వాంకిడి, డిసెంబర్24 : మండల వ్యాప్తంగా తెల్ల బంగారంగా పిలువబడే పత్తిపంట రైతులు తెల్ల ముఖాలు వేసుకునే విధంగా మారింది. కొన్నేండ్లుగా పత్తిపంట సాగు ద్వారా లాభపడుతున్న రైతుకు ఈ ఏడాది నష్టాలు మిగిల్చింది. మండలంలో ఈ ఏడాది వర్షా కాలంలో 31 వేల ఎకరాల్లో రైతులు పత్తిపంట సాగు చేశారు. మండలంలో ఈ ఏడాది వర్షాకాలంలో 31వేల ఎకరాల్లో రైతులు పత్తిపంట సాగు చేశారు. పంట సాగు సమయంలో ఆశాజనకంగా ఉన్నా వర్షాలు మధ్యలో ముఖం చాటేశాయి. దీంతో పత్తి పంట ఆశించిన స్థాయిలో ఎదగలేదు. గతంలో కంటే ఈ ఏడాది పత్తి పంట దిగుబడి సగానికిపైగా పడిపోయింది. దీనికి తోడు పత్తి పంట సాగుకు పెట్టుబడి ఎక్కువైంది. అరకొరగా పండిన పత్తిని అమ్ముకుందామంటే మార్కెట్‌లో సరైన ధర లేక రైతులు నిరాశ చెందుతున్నారు. గతేడాది బహిరంగ మార్కెట్‌లో క్వింటాల్‌కు రూ.8 వేలకు పైగా ధర పలకగా ప్రస్తుతం క్వింటాల్ ధర రూ.6,400ల లోపే ఉంది. సీసీఐలో క్వింటాల్‌కు రూ.7020 మద్దతు ధర ఉన్నప్పటికీ నింబంధనల ప్రకారం రైతులు పత్తిని అమ్ముకోలేని పరిస్థితి నెలకొంది. దీంతో చేసేదేమిలేక బహిరంగ మార్కెట్‌లో తక్కువ ధరకు పత్తిని అమ్ముకొని నష్టపోతు న్నారు. ఇదిలా ఉండాగా శాపంగా మారిన('మిగ్ జాం'తుఫాన్)మూలిగే నక్కపై తాటి పండు పడిన విధంగా.. అసలే ధరలేక ఇబ్బందులు, పడుతున్న పత్తి రైతులపై మిగ్ 'జాం' తుఫాన్ ప్రభావం పడింది. ఇటీవల కురిసిన వర్షాలు మండల రైతులకు శాపంగా మారాయి. వర్షానికి పత్తి పంట పూర్తిస్థాయిలో దెబ్బతిన్నది. ఆరుగాలం శ్రమించి పండించిన రైతులు పంట చేతికందే సమయంలో వర్షం రైతులను తీవ్రంగా నష్టపర్చింది.

అప్పులే మిగిలాయి..

రూ.1,20లక్షల పెట్టుబడి పెట్టి నాలుగు ఎకరాల్లో పత్తి పంట వేశా. ఈయేడు పత్తితో లాభాలు లేవు నష్టాలే. ఎకరానికి మూడు, నుంచి నాలుగు క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. అమ్మితే పతిక్తి పెట్టుబడి కూడా చేతికి రాదు.ధర పెరుగుతుందనే ఆశతో కొంత పత్తిని ఉంచినినా, నాలుగు నెలల కష్టం పోయింది. అప్పులే మిగిలేటట్టు ఉంది.

- సోయం మారు, రైతు, బంబార గ్రామం

పరామర్శ

కౌటాల, డిసెంబర్ 24 : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఉమ్మడి ఆదిలాబాద్ డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమ్రం మాంతయ్యను ఆదివారం మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పరామర్శించారు. ప్రమాదంలో మాంతయ్య చేయి విరిగి ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో అతని ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. గాయం మానే వరకు విశ్రాంతి తీసుకోవాలని ఆయన సూచించారు.

29న సర్వసభ్య సమావేశం

లింగాపూర్,డిసెంబర్ 24: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 29న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జెయల్ ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం ఉదయం11గంటలకు ప్రారంభమవుతుందన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు తమతమ ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

గంగలో పడి ఒకరి గల్లంతు

సిర్పూర్(టీ), డిసెంబర్ 24 : మండలంలోని టొంకిని గ్రామ సమీపంలోని గంగలో పడి చింతలమానేపల్లికి చెందిన చౌదరి మారుతి గల్లంతయ్యాడు. గ్రామస్తులు, కుటుంబీకులు తెలిపిన ప్రకారం.. మండలానికి చెందిన చౌదరి మారుతి టొంకిని హనుమాన్ ఆలయానికి వచ్చాడు. ఆలయానికి వెళ్లే ముందు నదిలో స్నానం చేసి వెళ్దామనుకున్న మారుతి ప్రమాదవశాత్తు గంగలో పడి గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న సిర్పూర్(టీ) పోలీసులు ఎస్ఐ దీకోండ రమేశ్ ఆధ్వర్యంలో గజ ఈత గాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు.

వార్షిక రికార్డుల పరిశీలన

స్టేషన్ రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ

సిర్పూర్(టీ), డిసెంబర్ 24 : మండల కేంద్రంలోని సిర్పూర్(టీ) పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ సందర్శించి, పోలీస్‌స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్టేషన్ లో పెండింగ్ కేసులు లేకుండా చూడాలని, కేసులను ఎప్పకప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచిం చారు. అనంతరం వార్షిక తనిఖీల్లో భాగంగా స్టేషన్ పరిసరాలు,రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట కౌటల సీఐ సాధిక్‌పాషా, సిర్పూర్(టీ) ఎస్ఐ దీకొండ రమేశ్, సిబ్బంది ఉన్నారు.

గోవుల పట్టివేత

సిర్పూర్(టీ), డిసెంబర్ 24 : కౌటల మండలం నుంచి హైదరాబాద్‌కు డీసీఎం వాహనంలో అక్రమంగా తరలిస్తున్న గోవులను సిర్పూర్(టీ) ఎస్ఐ దీకోండ రమేశ్ ఆధ్వర్యంలో శనివారం అర్ధరాత్రి పోలీసులు పట్టుకున్నారు. మండలకేంద్రంలోని పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా డీసీఎం వాహనంలో అక్రమంగా 17 గోవులను తరలి స్తుండగా పట్టుకున్నట్లు వివరించారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి, గోవులను కాగజ్‌నగర్‌లోని గోశాలకు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

విద్యార్థిని అనూషతో హెచ్ఎం సునిత, పీఈటీ ఠాకూర్ జితేందర్ సింగ్

దహెగాం,డిసెంబర్24: మండలంలోని చిన్న రాస్పల్లి జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి జాతీయ స్థాయిలో ఫుట్‌బాల్ ఆడేందుకు తేలుకుంట్ల అనూష పదో తరగతి విద్యార్థిని ఎంపి క కావడం ఎంతో హర్షణీయమని ప్రధానోపాధ్యాయురాలు సునీత, పీఈటీ ఠాగూర్ జితేందర్ సింగ్‌లు పేర్కొన్నారు. ఈ నెల 10 న మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన అండర్ 17 బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని విజేతగా నిలిచి జాతీయ స్థాయిలో ఆడేందుకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ నెల 25న బీహార్ రాష్ట్రంలోని సరైన్‌లో జరుగనున్న జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో అనూష పాల్గొననున్నట్లు తెలిపారు.కాగ విద్యార్థినికి ఆర్థికావసరాలను కూడా తాము సమకూరుస్తున్నామని తెలిపారు.

కాలువలకు మరమ్మతులు చేయాలి

గోలేటి రిజర్వాయర్ వద్ద మాట్లాడుతున్న బీజేపీ అధికార ప్రతినిధి కేసరి అంజనేయులుగౌడ్

రెబ్బెన, డిసెంబర్ 24: మండలంలోని గోలేటి రిజర్వాయర్ కాలువలకు వెంటనే మరమ్మతులు చేసి రైతులను ఆదుకొవాలని బీజేపీ అధికార ప్రతినిధి కేసరి అంజనేయులుగౌడ్ కోరారు. గోలేటి రిజర్వాయర్ కాలువలను ఆదివారం పలువురు నాయకులు సందర్శించి పరిశీలించిన అనంతరం మాట్లాడారు. కాలువలకు మరమ్మతులు చేయకపోవడంతో రైతుల పంట పొలాలకు నీళ్లు రాక వందల ఎకరాలు బీడు భూములుగా మారాయన్నారు. ఇప్పటికైనా కాలువలకు మరమ్మతులు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గులబం చక్రపాణి, మాజీ ఉపసర్పంచ్ గుగులోత్ రవినాయక్, గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి లావుడ్య హరిలాల్, గోలేటి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేశ్, అడెపు నరేశ్, వెంకటేశ్ పలువురు ఉన్నారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

కౌటాల : చర్చి ఫాదర్‌తో కలిసి కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కౌటాల, డిసెంబర్ 24 : మండంలోని విజయనగరం గ్రామంలోని క్యాథలిక్ చర్చిలో ఏర్పాటు చేసిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోనేరు కోనప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫాదర్లు సీజో, టామోతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. యేసుక్రీస్తు చూపిన మాదిరిగా ప్రజలు ఒకరి పట్ల మరొకరు ప్రేమ కలిగి ఉండాలన్నారు. క్రైస్తవ కుటుంబాల్లో క్రిస్మస్ పండుగ సంతోషాన్ని తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విశ్వనాథ్, ఎంపీటీసీ వసంత రావు, సర్పంచ్ రాందాస్, ఫాదర్లు సీజో, టామో క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

లోడ్పల్లిలో లఘు చిత్రం షూటింగ్

పెంచికల్ పేట్ : లఘు చిత్ర షూటింగ్‌లో సిబ్బంది

పెంచికల్‌పేట్,డిసెంబర్24 : మండలంలోని లోడ్పల్లి గ్రామంలో సినిమా నటుడు నాజర్ స్వీయ దర్శకత్వంలో ఆదివారం లఘు చిత్రం షూటింగ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లల చదువు,ప్రస్తుత పరిస్థితులను తెలియజేయడానికి స్థానిక పిల్లలతో చిత్ర నిర్మాణం చేస్తున్నట్లు నటుడు నాజర్ తెలిపారు. ముందుగా ఎంపిక చేసుకున్న పిల్లలతో సన్నివేశాన్ని, మాటలను వివరించారు. పల్లెటూరి ప్రాంతీయ భాష ,నడవడిక తెలియపర్చడానికి స్థానిక పిల్లలను నటీనటులుగా ఎంచుకున్నామని తెలిపారు. ఈ మారుమూల అటవీ ప్రాంతానికి మొట్టమొదటిసారిగా లఘు చిత్ర షూటింగ్ విచ్చేసిన నటుడిని, సిబ్బందిని చూడడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి జనం తరలివెళ్లి నాజర్‌తో సెల్ఫీలు దిగారు.

గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ దయానంద్

కాగజ్‌నగర్, డిసెంబర్ 24: కాగజ్‌నగర్ మండలంలోని ఈస్గం పోలీసుస్టేషన్‌